

మీరు తూటా మాత్రమే పేల్చగలరు.. నేను నా దేశం కోసం ఆ తూటాను గుండెల్లో దించుకోగలను...
- టంగుటూరి ప్రకాశం పంతులు

# జనస్వరం

అక్షరమే ఆయుధం ✍

www. Janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.

సంపుటి : 01 | సంచిక : 10 | ఎడిటర్ : నరేష్ సాకే | వారసంచిక ( 13-09-2020 ) | పేజీలు : 6

janaswaramNEWS 9642067900


## జనసేన పార్టీ నాయకుడు బొలిశెట్టి సత్య గారి గండికోట జమ్మలమడుగు ఆకస్మిక పర్యటన



జమ్మలమడుగు ( జనస్వరం ) : జమ్మల మడుగు నగరంలోని జనసేన పార్టీ కార్యాలయం లో ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ గారు, సీనియర్ నేత పి.వి.ఎస్ మూర్తి, రాయలసీమ పార్లమెంటరీ సంయుక్త కార్యదర్శి సుంకర శ్రీనివాస్ గారు, జమ్మలమడుగు ఆకస్మిక పర్యటనపై విలేఖర్ల సమావేశం నిర్వహించారు. జనసేన నాయకులు బొలిశెట్టి సత్యనారాయణ గారు మాట్లాడుతూ ( వివరాలు 3 లో )

## హిందూ దేవాలయాలపై దాడులను ఖండిస్తూ, సింహాచలం దేవస్థానం ఏఈఈ గారికి వినతి పత్రం అందజేత : జనసేన నాయకులు సందీప్ పంచకర్ల



విశాఖ పట్నం ( జనస్వరం ) : అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో రథం దగ్ధమైన నేపథ్యంలో హిందూ ధార్మిక సంస్థలతో పాటు బిజెపి జనసేన నాయకుల పోలీసుల ఆంక్షలు మధ్య విశాఖలో సింహాచలం శ్రీ లక్ష్మీనరసింహ స్వామీ దేవస్థానం తొలి మెట్టు వద్ద పూజా కార్యక్రమం చేపట్టి AEO గారికి వినతి పత్రం అందజేశాము. ( వివరాలు 4 లో )

## చారెడు నేల - బతుకు బాట



న్యూస్ ( జనస్వరం ) : మన జీవన విధానంలో, సంస్కృతిలో వ్యవసాయ విధానాలు కూడా భాగమే అన్నారు జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. కాలానుగుణంగా పంటలు ఉంటాయి... ఆ పంటలు చేతికి వచ్చే వేళల్లోనే పండుగలు చేసుకొంటామన్నారు. మన కల్చర్... అగ్రికల్చర్ ఒకటే అనే భావనను పెంచుకోవాలని సూచించారు. అందులో భాగంగా ప్రకృతి వ్యవసాయంపై అవగాహన చేపట్టామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా జనసేన చేపడుతున్న ప్రకృతి వ్యవసాయ విధానంపై ప్రకృతి రైతు శ్రీ విజయ రామ్ గారు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. శ్రీ విజయరామ్ మాట్లాడుతూ "భగవంతుడు అందరికంటే పెద్ద సైంటిస్టు అని, మానవ శరీరంలోని అవయవాల అవసరాలకు తగ్గట్టు విత్తనాలను డిజైన్ చేశాడు. భగవంతుడి సృష్టి చాలా అద్భుతం. మన ఊహకు ఏమాత్రం అందదు. మన శరీరంలో అవయవాల అవసరాలకు తగట్టు ఆహారం ఉంది. మహాభారతం కాలంలో 6 లక్షల విత్తనాలు ఉన్నాయని విజ్ఞులు చెబుతారు. కేవలం ఆకలేస్తే పండించుకొని తినడానికి ఇన్ని లక్షల విత్తనాలు సృష్టించలేదు. మనిషికి భోజనమే ఔషధం కనుక ఇన్ని లక్షల రకాల విత్తనాలను సృష్టించాడు. మానవులకు కావలసినవన్నీ సృష్టించాకే భూమిపై మనిషిని పుట్టించాడు. మనిషిది భూమి మీద అతిథి పాత్ర మాత్రమే. ( వివరాలు 4 లో )

## అరెస్ట్ చేయడం దారుణం : జనసేన నాయకులు కొండేపూడి శంకర్రావు



అంతర్వేది ( జనస్వరం ) : అంతర్వేదిలో రథం అగ్నికి ఆహుతి అయిన నేపథ్యంలో మంగళవారం భారతీయ జనతా పార్టీ, జనసేన మరియు విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ హిందూ ధార్మిక సంఘాలు నాయకులను ఉదయం 5 గంటల సమయంలో పోలీసులు వెళ్లి అరెస్ట్ చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో కొండేపూడి శంకర్రావు గారు మీడియాతో మాట్లాడుతూ మమ్మల్ని అరెస్ట్ చేయడం చాలా దారుణం అని అన్నా రు. జనసేన ( వివరాలు 3 లో )

## సంచయిత గజపతి గారు భేషరతుగా పవన్ కళ్యాణ్ గారికి క్షమాపణ చెప్పాలి : టెక్కలి జనసేన ఇంచార్జ్ కణితి కిరణ్

టెక్కలి ( జనస్వరం ) : జనసేన అధ్యక్షుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారి వాఖ్యలను వక్రీకరించి చేసిన అసత్య ప్రచారాలను టెక్కలి జనసేన ఇంచార్జ్ కణితి కిరణ్ ఖండించారు. గౌరవ ప్రదమైన పదవిలో ఉండి సింహాచలం దేవాలయ భూములు అన్యాక్రాంతం అయిన విషయం పై స్పందించాల్సినది పోయి పవన్ కళ్యాణ్ గారు ప్రస్తావించని "మాన్సస్ ట్రస్ట్ ఒక హిందూయేతర వ్యక్తి నేతృత్వం లో ఉంది" అని పవన్ కళ్యాణ్ గారు చెప్పలేదు. ట్రస్టీ లను మార్చడంలో రాజకీయ జోక్యం గురించి మాత్రమే కళ్యాణ్ గారు మాట్లాడారు. హిందూ దేవాలయాలపై చేస్తున్న దాడులకు జనసేన, బీజేపీ పార్టీలు చేస్తున్న పోరాటాన్ని ఇలా దృష్టి మరాల్చడానికి చేస్తున్నారని అన్నారు. కనుక సంచయిత గారు తమ వ్యాఖ్యలను సరిదిద్దుకొని భేషరతుగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారికి క్షమాపణ చెప్పాలని కణితి కిరణ్ డిమాండ్ చేశారు.

## పవన్ కళ్యాణ్ గారి జన్మదినోత్సవ వారోత్సవాల్లో చనిపోయిన శాంతిపురం బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం చేసిన కేజీ సత్రం జనసైనికులు



చిత్తూరు ( జనస్వరం ) : కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం 7 వ మైలు వద్ద సెప్టెంబర్ ఒకటోతేదీన జరిగిన కరెంట్ షాక్ దుర్ఘటనలో అశువులు బాసిన జనసైనికులు రాజేంద్ర, సోమశేఖర్, అరుణాచలం కుటుంబ సభ్యులను జనసేనాని శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిలుపుతో, ఆయన స్ఫూర్తితో, జనసేన నాయకులు నానబాల లోకేష్‌రాయ్, పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం కే.జీ సత్రం చీకూరుపల్లె గ్రామానికి చెందిన జనసైనికులు మరియు జనసేనపార్టీ నాయకులు నెహ్రూ రాయల్, దుర్గా రాయల్, దినేష్, సుమన్, కిషోర్, కుమార్, చందు ప్రసాద్, హరీష్, సురేష్, ధరణి, గుణ, బద్రి లతో పాటు శాంతిపురం జనసేన నాయకులు వేణు, కిషోర్, నవీన్, శేఖర్, నవీన్, కృష్ణ మూర్తిలతో పాటు కుప్పం నియోజకవర్గ కన్వీనర్లు రామమూర్తి మరియు రమేష్ గార్లు ఈరోజు మధ్యాహ్నం 2 గంటల ( వివరాలు 3 లో )

## దళితులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ జనసేన పార్టీ నాయకుల నిరసన



విజయవాడ ( జనస్వరం ) : దళితులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ విజయవాడలో ఈ రోజున జనసేన పార్టీ స్థానిక కార్పొరేటర్ అభ్యర్థులు కత్తి. డేవిడ్, తాజ్మిత్ మైనర్ బాబు మరియు ఎం .ప్రదీప్ రాజ్ ఆధ్వర్యంలో తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ వైయస్ జగన్ గారి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా దళితులపై రోజురోజుకీ దాడులు దౌర్జన్యాలు, హత్యలు, మానభంగాలు ( వివరాలు 4 లో )

## సంపాదకీయం

## సమాజంలో మీడియా పాత్ర ఎంత? ప్రస్తుతం అనుసరిస్తున్న విధానం?




ప్రజల పక్కన నిలబడి, ప్రజల సంక్షేమం కోసం పోరాడే వ్యక్తులకు బాసటగా నిలవాల్సిన మీడియా వ్యవస్థ... రాజకీయ, మీడియా అధినేతల ప్రలోభాలకు తలొగ్గి వ్యక్తిగత దాడులు, మానసికంగా దెబ్బతీసేలా కార్యక్రమాలు చేసి వక్తిత్వ హననం చేయడం నిజం కదా? దీనికోసమా మీరు, "మేము సమాజం నాలుగో పునాది (Foursth Estate)" అని డబ్బా కొట్టుకునేది? మీ కుటుంబాలలో ఇలా జరిగితే? మీ ఇంట్లో ఉండే వ్యక్తికి ఇలాగే జరిగితే? మీరు ప్రశాంతంగా ఉండగలరా, తినగలరా, జీవించగలరా? పనిచేసే ప్రతి ఒకరు నిజాయితీగా నాలుగు రూపాయలు సంపాదించి, తమ కుటుంబాలను పోషించాలనుకునే వారే కానీ కొందరు మీడియా వ్యవస్థలో ఉన్నవారు సంపాదించే నాలుగు రూపాయలు మాత్రం, సమాజాన్ని పెట్టుబడిగా పెట్టి సంపాదిస్తున్నారు. ఇలా సంపాదించినా డబ్బు మీకు, మీ కుటుంబంలోని వారికి సంతోషాన్నిస్తోందా? ఉదయం లేచిన నుండి రాత్రి పడుకునే వరకు... సంవత్సరాల తరబడి సమాజానికి ఇంత హానిచేసే వండి వార్చిన వార్తలు ప్రసారం చేసే మీకు ఎలాంటి శిక్ష వేయాలి? మీరు దేశద్రోహం చేసినంత తప్పు అని గ్రహించలేకపోతున్నారా ?

దేశం బయట సైనికులు ఎలా దేశాన్ని రక్షిస్తారో, దేశం లోపల మీడియా వ్యవస్థ అలా రక్షించాలి." దేశ సైనికులకు ఎంత బాధ్యత ఉందో, దేశంలో ఉండే మీడియా వ్యవస్థకు కూడా అంతే బాధ్యత ఉంది. ఇది మీడియా వ్యవస్థలో పనిచేసే వాళ్ళు తెలుసుకోకపోవడం దారుణం. మనం మాట్లాడే మాటల్లో నీతి నిజాయితీ అయినా నాయకులూ, న్యాయమైన వ్యవస్థ కావాలని కోరుకొని, మనం చేసే పనుల్లో నీతి నిజాయితీలను న్యాయం ను మరిచి తప్పులు చేసేంతవరకు... ఏ మీడియా మారదు, ఏ వ్యవస్థ నీతి నిజాయితీగా పనిచేయదు.

ప్రజలను జాగ్రత్తం చేయాల్సిన మీడియా వ్యవస్థ గాడి తప్పితే సమాజం పక్కదారి పడుతుంది. మీడియా వ్యవస్థ అనేది ఒక ఉద్యోగం కాదు, అది ఒక బాధ్యత అని గ్రహించిన నాడు సమాజం అభివృద్ధి వైపు, మంచి ఆశయాల వైపు ప్రయాణిస్తుంది. మనదేశంలో స్వాతంత్ర్యం కోసం సాధించడానికి మీడియా వ్యవస్థ అద్భుతంగా పని చేసింది. కానీ, నేడు రాజకీయ నాయకుల, పార్టీలకు అమ్ముడుపోయిన పరిస్థితి చూస్తున్నాం

- ఒక న్యూస్ అబద్ధమని బుజువైతే, దానికి కారణం మేము, మేము తప్పుగా ప్రసారం చేసాము! అని ఒప్పుకునే మీడియా వ్యవస్థ ఏదైనా ఉందా?
- ప్రజల సంక్షేమం కోసం పాటు పడే మీడియా వ్యవస్థ ఏదైనా ఉందా?
- డబ్బులు తీసుకోకుండా, ప్రలోభాలకు లొంగకుండా నిజాన్ని నిర్భయంగా ప్రసారం చేసే మీడియా ఏదైనా ఉందా?
- పేదవాని నుండి ధనికుల వరకూ వార్తను ఒకే విధంగా చూపించే న్యూస్ ఛానల్ ఉందా?
- రాజకీయ నాయకులకు బానిసలూ కాకుండా, పార్టీలకు అతీతంగా పనిచేసే న్యూస్ ఛానల్ ఏదైనా ఉందా?
- సొంత అభిప్రాయాలు కాకుండా, వార్తలు మాతమే ప్రసారం చేసే న్యూస్ ఛానల్ ఏదైనా
- ఉందా?
- డబ్బులిచ్చిన నాయకున్ని, తమ మేధావి తనంతో డబ్బాలు కొడుతూ అతన్ని/ఆమెను
- ఉన్నపళంగా ఆకాశానికెత్తే ఛానల్ లేదంటే నమ్ముతారా?
- రాష్ట్రంలో జరిగే ప్రతి విషయాన్నీ యధాతథంగా ప్రసారంచేసే న్యూస్ ఛానల్ ఏదైనా ఉందా?
- రాష్ట్రంలో జరిగే అన్యాయాన్ని ఎదిరించాల్సిన అవసరం లేదు, కనీసం ప్రసారం అయినా చేసే న్యూస్ ఛానల్ ఏదైనా ఉందా?
- ప్రతి నియోజకవర్గంలో అభివృద్ది ఎంత మాత్రం జరుగుతుందో నిష్పక్షపాతంగా చూపించే న్యూస్ ఛానల్ ఏదైనా ఉందా?
- ప్రజా సంక్షేమ పథకాల్లో ప్రభుత్వం యొక్క పారదర్శకతను నిరూపించే ప్రయత్నం చేసే ఛానల్ ఏదైనా ఉందా?
- అధికారంలో గల ప్రభుత్వ నాయకులూ చేసే అక్రమాలు దౌర్జన్యాలు భూకబ్జాలు అవినీతి మీద చర్చలు పెట్టి నిలదీసే న్యూస్ ఛానెల్ ఉందా?
- తన జీవితాంతం అడిగిన వాళ్లకు, ఆకలి అన్నవారికి అన్నం పెట్టిన డొక్కా సీతమ్మ గారు లాంటి గొప్ప మహానుభావురాలు గురించి ఒక 30 నిముషాలు కార్యక్రమం చేసిన న్యూస్ ఛానల్ ఏదైనా ఉందా?
- తన జీవితం మొత్తం ప్రకృతికే అంకితమిచ్చి, ఒక అడవిని సృష్టించిన గొప్ప వ్యక్తి గురించి చెప్పిన న్యూస్ ఛానల్ ఏదైనా ఉందా?

by

కొన్ని పాటి రవి

ట్విట్టర్ ఐడి : @KPR_India

## ప్రస్తుత విద్యా విధానం - నైపుణ్యాల లేమి

ప్రస్తుతం మారుతున్న పరిస్థితులకు, సాంకేతికతకు అనుగుణంగా విద్యావిధానం మారాలి అన్న విషయాన్ని మనమందరం గుర్తెరగవలసి వున్నది. అనాదిగా వస్తున్న మూస పద్ధతులకు చరమగీతం పాడవలసిన ఆవశ్యకత ఎంతైనా వున్నదని నిన్న మొన్నటివరకు మనమందరం చదివిన విద్యావిధానపు మూలాలు గుర్తుచేస్తున్నవి. ఒక పిల్లవాడు మానసికంగా శారీరకంగా ఎదగడం ఎంతైనా అవసరం. కానీ, ఈ 21 వ శతాబ్దపు పోటీ ప్రపంచంలో మన ప్రాధాన్యత క్రమములు మారిన విధానాన్ని బట్టి చూస్తే మనకు పిల్లల మానసిక పరిపక్వత కన్నా మార్కులు, గ్రేడులు తెచ్చుకోవడం గొప్ప అయిపోయింది. ఆధునిక సమాజపు వింత పోకడల వలన తల్లితండ్రుల ఆలోచన సరళి కూడా మారుతూ వస్తున్నది. ఇంకా సరిగా నడక కూడా రాని వయసులో టిఫన్ బాక్సులు పెట్టి వాళ్ళని స్కూలుకు పంపడం దగ్గరనుండి, ఒక పది సంవత్సరాలు వయసు నుండీ వారిని ఇతర పిల్లలతో పోల్చడం పరిపాటి అయింది. వారిని ఆట పాటలకు దూరంగా పెంచడమేగాక వారిలో నిగూఢంగా దాగియున్న ప్రతిభాపాటవాలను వెలికితీసే ప్రయత్నాలే జరగడం లేదు. ఇది నిజంగా చాలా దురదృష్టమైన అంశము. విద్య అనగా ఒక తరగతి గదికి పరిమితం అవటం ఎంత మాత్రమూ కాదు. పుస్తకాలలో జీవితాన్ని చదవమని బోధించడం అజ్ఞానమే అవుతుంది.

ఈరోజుల్లో మన పిల్లలను పంపే పాఠశాలకు AC ఉందా, ఎన్ని గంటలు రుద్దుతున్నారు మరియు ఎన్ని గంటలు స్టడీహవర్స్ పెడుతున్నారో అని ఆరాతీసే తల్లిదండ్రులు, వారి పిల్లలు ఎంత ప్రతిభావంతులుగా మారుతున్నారో గుర్తించడంలేదు. మార్కులే కొలమానంగా భావిస్తున్నారు తప్ప లోకజ్ఞానం ఎంతవరకు అలవడుతుందో గమనించడంలేదు . ఉదాహరణకు సైన్సు పుస్తకాల్లో ఘర్షణ (ఫ్రిక్షన్) గురించి చదివిన పిల్లలు, సైకిలుకు బ్రేకు వేస్తే ఎందుకు ఆగుతుంది అన్న ప్రశ్న వేస్తే సమాధానం చెప్పలేని స్థితిలో ఉండడం ప్రస్తుత విద్యా వ్యవస్థ మీద సందేహం కలిగించక మానదు. దీని అర్థం ఏమిటంటే అధ్యాపకులు కేవలం సిద్ధాంతపరమైన(theoretical) విషయభోధన మీదున్న ఆసక్తిని ప్రయోగాత్మక (practical) విద్యాబోధన మీద చూపడంలేదు. దీనికి పాఠశాల యాజమాన్యం యొక్క ఒత్తిడి కారణం కావచ్చు, లేదా ఉపాధ్యాయుల నిర్లక్ష్యం కావచ్చు, విద్యార్థికి పాఠ్యాంశాల భారం పెరగడంవల్ల కావచ్చు. కానీ ఇటువంటి విద్యార్జనవల్ల లాభాలకన్నా నష్టాలే ఎక్కువ వుంటాయని ముఖ్యంగా తల్లిదండ్రులు గుర్తించవలసిన ఆవశ్యకత ఎంతయినావున్నది. ఇలా కేవలం మార్కులకోసం నేర్చుకున్న విద్య మార్కులదగ్గరే ఆగిపోతుందన్న విషయాన్నీ గ్రహించాలి. మనదేశ నిరుద్యోగం 2018 -19 లెక్కలప్రకారం 24% వున్నది. సంవత్సరం సంవత్సరానికి మనదేశపు నిరుద్యోగ సమస్య పెరుగుతూనేవుంది కానీ తగ్గడంలేదు, ఈ నిరుద్యోగ సమస్యను ఎదుర్కుంటున్న వారిలో నిరక్షరాస్యుల పరిమాణం కన్నా అక్షరాస్యుల శాతం ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగించే విషయం. ఇందుకు గల కారణాలను విశ్లేషించగా బహిర్గతమైన సత్యము ఏమనగా విద్యార్థులలో నైపుణ్యాల (lack of skills) కొరత కారణమని తేలింది. మరి చిన్నప్పటినుండి సంప్రదాయ పద్దతిలో విద్యాభ్యాసం చేస్తూ తరగతులను దాటుకుంటూవచ్చిన విద్యార్థులలో నైపుణ్యాల లేమికి కారణమేమిటని ఒక్కసారి పరిశీలిస్తే మన విద్యావిధానంలో లోపాలు బయటపడగలవు. దీనికి కారణమేమనగా వారిని కేవలం మార్కులు ఉత్పత్తిచేయు యంత్రాలుగా మార్చడమేనని తేటతెల్లం అవుతుంది.

వారికి కేవలం పాఠ్యాంశాలు కేవలం మార్కులు సంపాదించడానికి మరియు పై తరగతులకు ప్రమోట్ చేయుటకు మాత్రమే ఉపయోగపడుచున్నవి తప్ప వారిలో ఆలోచనశక్తిని పెంపొందించే విధంగా ఉండటం లేదు. దీనికి కారణం ఒక్క ఉపాధ్యాయుడో, పాఠశాల యజమాన్యమో లేదా తల్లిదండ్రులో కాదు, ఇది అందరి సమిష్టి వైఫల్యం. ఇది ఒక అంశముతో మరియొకటి ముడిపడియున్న అంశము, ముందుగా తల్లిదండ్రుల ఆలోచనా విధానం లో మార్పు రావాలి. వారు తమ పిల్లల్ని కేవలం మార్కులకోసం కాక సర్వతోముఖాభివృద్ధి కోసం పంపగలగాలి. విద్యార్థికి నేర్చుకోవడానికి రెక్కలను ఇవ్వాలి వారికి తగినంత స్వేచ్ఛను ఇవ్వాలి. తరగతి గది వాళ్లకి ఒక పరిశోధనశాల లాగా ఉండాలి తప్ప ఒక కారాగారాన్ని తలపించే విధంగా ఉండరాదు. ఒక సరికొత్త ఒరవడితో వారు ప్రపంచాన్ని చూడగలగాలి. మార్కులు కేవలం ఒక పరిమితి వరకే ఉండాలి. నిజమైన విజ్ఞానం అంటే మార్కులు సంపాదించడం మాత్రమే కాదు. అని తల్లిదండ్రులు తెలుసుకున్న రోజు వారు మార్కులకు ప్రాధాన్యత ఇవ్వరు. అటువంటప్పుడు పిల్లలను స్కూల్ లో చేర్పించే ముందు ఆ పాఠశాల తరగతి గదులను మాత్రమే గాక పరిశోధనశాలలు, ఆటస్థలం, మరియు నైపుణ్యవంతులైన అధ్యాపకుల గురించి ఆరా తీయడం మొదలుపెడతారు. కాబట్టి ప్రయివేటు విద్యాసంస్థలు మార్కుల వెంట పరిగెత్తడం మాని, తల్లిదండ్రులు కోరుకునే సదుపాయాలు మరియు విద్యార్థులకవసరమయిన నైపుణ్యాల గురించి ఆలోచించడం మొదలు పెడతాయి.

విద్య ఒక వ్యాపారం గా మారిపోతున్న ఈ రోజుల్లో ఇటువంటి విపరీత ధోరణులకు అడ్డుకట్ట వేయడం ఒక్క తల్లిదండ్రుల ఆలోచనా విధానంతోనే సాధ్యమవుతుంది. చిన్ననాటి నుంచే విద్యార్థుల నైపుణ్యాలను పెంచగలిగితే వారు పెద్దయిన తరువాత వారి ప్రభావం సమాజంపై సానుకూల ఫలితాలనివ్వగలదు. ప్రతి ఒక్కరిలో ఒక్కొక్క నైపుణ్యం ఉంటుంది. ఉదాహరణకు ఒక పిల్లవాడు బొమ్మలను చక్కగా వేయగలడు. ఇంకొక పిల్లవాడు అద్భుతంగా పాడగలడు. ఇటువంటి కళలను ప్రోత్సహించడం ద్వారా వారిలో ఆ కళ యందు మరింత ఆసక్తి గలిగి వారిలో నిగూఢమయిన కళాకారులను వారే వెలికి తీసుకురాగలరు.

by

రాఘవ నంబూరి

ట్విట్టర్ ఐడి : @rag17071996

## జనసేన పార్టీ నాయకుడు బొలిశెట్టి సత్య గారి గండికోట జమ్మలమడుగు ఆకస్మిక పర్యటన

( మొదటి పేజీ తరువాయి )

పునరావాసం కల్పించకుండా వెళ్ళమంటే ముంపు వాసులు ఎక్కడికి వెళ్తారు? నీళ్లు వదిలేస్తాం ఎక్కడికి వెళ్తారో సంబంధం లేదని కలెక్టర్ చెప్పడం అతని బాధ్యతా రాహిత్యమే అని అన్నారు. 1894 భూసేకరణ చట్టం ఆర్టికల్ 24 (2) ప్రకారం భూసేకరణ జరిగి 5 సంవత్సరాలు ఆ భూమిని సంబంధిత ప్రాజెక్ట్ కోసం వినియోగించక పోతే చట్ట ప్రకారం ఆ భూసేక రణ చెల్లదు. పరిహారం అందించక పోగా దౌర్జన్యంగా తాళ్ళ ప్రొద్దుటూరు గ్రామ ప్రజల జీవించే హక్కుకి భంగం కలిగిస్తున్న అధికారులను తక్షణం తొలగించక పోతే ప్రభుత్వం "చట్టం ద్వారా ఏర్పాటు చేయబడిన విధానం ప్రకారం తప్ప ఏ వ్యక్తి తన జీవితం లేదా వ్యక్తిగత స్వేచ్ఛను కోల్పోకూడదు" అన్న రాజ్యాంగంలో ఆర్టికల్ 21 పౌరుల ప్రాథమిక అతిక్రమించినట్లు అవుతుందని గుర్తించాలి. ఉన్న ఫలంగా వెళ్లాలంటే పిల్లలను పశువులను తీసుకోని ఎక్కడికెళ్తారు అని ప్రశ్నించారు. ప్రజలను ముఖ్యంగా బడుగు వర్గాలను పశువుల కన్నా ఘోరంగా చూస్తున్నదీ ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. భయభ్రాంతులకు గురి చేసి ప్రజలను తరిమేయడం తప్పని, జనసేన ప్రజల పక్షాన నిలిచి న్యాయం జరిగే వరకూ పోరాడుతుందని అని అన్నారు. ఒక ప్రశ్నకు సమాధానంగా మతం మీద జరుగుతున్న దాడిలో తన నిజాయితీ సీఎం నిరూపించుకోవాలి అని, అందువల్ల అంతర్వేది ఘటనపై తన మతాన్ని నిరూపించుకోవాలి.. అవినీతి ఆరోపణలు లేని అధికారులను మార్చడం వెనుక కుట్ర.. అన్యమతస్తుడైన జగన్ గారు తన నిజాయితీ నిరూపించుకోవాలి అని అన్నారు. పవన్ కళ్యాణ్ ప్రశ్నించిన వెంటనే ఇవోపై బదిలీ చేయాల్సింది పోయి కమీషనర్ పై చర్య తీసుకోవడం ఏమిటి? అని ప్రశ్నించారు. ప్రజలు తిరగబడక ముందే ప్రభుత్వం మేల్కోవాలి అని అన్నారు. రాష్ట్రం అరాచక పాలన, రాక్షస పాలన సాగుతోంది, సమాజంలో నీతి న్యాయం మిగిలిందంటే మీడియా కృషి ఫలితమే.. జగన్ చెప్పేదొకటి చేసేదొకటి అని అన్నారు. వారం రోజులుగా అందోళన చేస్తుంటే ప్రభుత్వం ఏమి చేస్తోందని, ఇదే విధమైన పాలన సాగిస్తే ప్రభుత్వ మనుగడకే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. జనసేన పార్టీ తరుపున నిర్వాసితుల పక్షాన కోర్టుకు వెళ్తామని, సింగూరు సంఘటనే ఇందుకు నిదర్శనమన్నారు. గ్రామసభలు నిర్వహించకుండా ల్యాండ్ అక్విజేషన్ ఎలా చేస్తారని అన్నారు. నిర్వాసితుల పట్ల అహంకార పూరితంగా వ్యవహరిస్తున్న ఆర్డీవో నాగన్నను తక్షణం విధుల నుండి తప్పించి శిక్షించాలి అని బొలిశెట్టిసత్యనారాయణఅన్నారు. వీలయినంత తొందరలోనే ప్రభుత్వం ఈ అంశంపై చర్చించి పరిష్కారం అలోంచించాలి అని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, నిర్వాసితులు, గ్రామప్రజలు, జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

## రెండు తెలుగు రాష్ట్రాలలో మొట్ట మొదటి సారిగా జనసేన పార్టీ ఆఫీస్ లో గ్రంధాలయ ప్రారంభోత్సవం



విశాఖపట్నం (జనస్వరం) : జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదిన సందర్భంగా అధినేతకి ఇష్టమైన వాటిలో ఒకటి అయిన గ్రంధాలయంను రెండు తెలుగు రాష్ట్రాలలో మొట్ట మొదటి సారిగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం జనసేన పార్టీ ఆఫీస్ లో జనసేన నాయకులు పీలా రామకృష్ణ గారు & TEAM J.C.F సహకారంతో విశాఖ పశ్చిమ నియోజకవర్గం నుంచి ఉత్తరాంధ్ర జనసేన పార్టీ ఆఫీస్ లో గ్రంధాలయంను ప్రారంభించడం జరిగింది. దీనికి నిర్దేశకులు జనసేన పార్టీ జనరల్ సెక్రెటరీస్ శ్రీ తమ్మిరెడ్డి శివ శంకర్ గారు, శ్రీ బొలిశెట్టి సత్య నారాయణ గారు. జనసేన నాయకులు మాట్లాడుతూ పుస్తకపఠనం ప్రతి ఒక్కరూ అలవారుచుకోవాలని, పుస్తక జ్ఞానం మన మదిలో ఎప్పటికైనా నిలిచి ఉంటుందని అని అన్నారు. జనసేన తరుపున పార్టీ ఆఫీసులో గ్రంధాలయం ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. సమస్యలు ఉన్నపుడు పార్టీ ఆఫీసులో పరిష్కరించడం, సమావేశాలు ఏర్పాటు చేసుకోవడం, ఖాళీ సమయాల్లో పుస్తకాలు చదవడం మంచి ఆహ్లాదాన్ని ఇస్తాయని అన్నారు. మంచి పుస్తకాలతో యువతకు మంచి మార్గనిర్దేశకం అవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గంలో కార్పొరేటర్ అభ్యర్థులు, వీర మహిళలు, నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పిఠాపురం ఇంచార్జ్ మాకినీడు శేషుకుమారి ఆధ్వర్యంలో జనసేన పార్టీలోకి చేరికలు



పిఠాపురం ( జనస్వరం ) : రాజకీయాల్లో యువత ఆవశ్యకత అవసరమని ముందుకు రాణించేలా కృషిచేయాలని యువతరం నవతరంతోనే మార్పు సాధ్యమని జనసేనపార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇంచార్జి మాకినీడి శేషుకుమారి అన్నారు.ఉ.కొత్తపల్లి, జనసేన పార్టీ సిద్ధాంతలకు ప్రజలు, నాయకులు ఆకర్షితులై పవన్ కళ్యాణ్ ఆశయాలు నెరవేర్చాలని ఆయన అడుగు జాడలో ప్రయాణించడానికి ఎంతో మంది సిద్ధపడుతున్నారు అని పిఠాపురం జనసేన ఇన్ ఛార్జ్ మాకినీడి శేషుకుమారి గారు అన్నారు. నేటి వ్యవస్థ మార్పుకోసం జరుగుతున్న ఉద్యమాల్లో యువతరమే సింహాభాగంగా సాగుతుందని భావి భారత నిర్మాణం యువత చేతుల్లోనే ఉందని గుర్తుచేశారు. దేశానికి యువత ప్రధాన సంపద బలమైన ఆయుధం లాంటి వారని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేపట్టిన విశాఖలో తలపెట్టిన లాంగ్ మార్చ్ పవన సభలు జరగడానికి కారణం యువకులే అని ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు యువత ప్రాముఖ్యతను గుర్తించేలా పనిచేస్తారని అన్నారు. ఉ.కొత్తపల్లి మండలం యండపల్లి గ్రామం నుంచి సుమారు 28 మంది టిడిపి నుంచి జనసేన పార్టీలో చేరడం జరిగింది అని ఆమె తెలిపారు. మాకినీడి శేషుకుమారి ఆధ్వర్యంలో గంధ్ర దుర్గాప్రసాద్ సమక్షంలో పార్లమెంట్ PAC సభ్యులు పంతం నానాజీ కాకినాడ రూరల్ ఇంచార్జ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

## నీటి సమస్యను తీర్చాలని అధికారులను కోరుతున్న ఎచ్చర్ల జనసైనికులు



ఎచ్చెర్ల ( జనస్వరం ) : ఎచ్చెర్ల నియోజకవర్గం లావేరు మండలం కొత్త కుంకాం గ్రామపంచాయతీ నీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానిక జనసేన ఎంపీటీసీ అభ్యర్థి వద్దేపల్లి శ్రీనివాస్ రావు తెలియచేశారు. ఈ సమస్యపై 24 గంటలు గడవకముందే జనసేన పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు స్పందించి మీడియాను పిలిపించి స్థానిక మహిళలతో "నీటి పై పోరాటం" చేయడం జరిగింది. ఈ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లడానికి మా జనసేన పార్టీ తరపున సహాయ సహకారాలు అందించడం జరిగింది. ఈ గ్రామంలో మహిళలు నీటి కోసం పడుతున్నా నరకయాతన మీడియా ముఖంగా తెలియచేశారు. భవిష్యత్ కార్యాచరణపై చర్చించి జనసేన నాయకులు ఆ గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది. నీటి సమస్య తీరే అంత వరకు జనసేన అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. ఎచ్చర్ల నియోజకవర్గంలో నీటి సమస్యను ప్రభుత్వం తొందరగా పరిష్కరించే దిశగా ఆలోచించాలని జనసేన నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన ఎంపీటీసీ అభ్యర్థి వద్దేపల్లి శ్రీనివాసరావు, రాంబాబు, విజయకృష్ణ, రాజు. జి.సిగడాం మండల జడ్పిటిసి అభ్యర్థి భూపతి అర్జున్ రావు గారు, ఈ ఎచ్చర్ల మండలం జడ్పిటిసి అభ్యర్థి తమ్మినేని శ్రీనివాస్.రణస్థలం మండలం నాయకులు చిరంజీవి, అంజి బాబు, రెడ్డి భాస్కర్, రామారావు, కృష్ణ. మధు బాబు, సంతోష్ స్థానిక జనసేన నాయకులు పాల్గొన్నారు.

## అరెస్ట్ చేయడం దారుణం : జనసేన నాయకులు కొండేపూడి శంకర్రావు

( మొదటి పేజీ తరువాయి )

వీర మహిళ పిల్లా రమ్యజ్యోతి మాట్లాడుతూ మాకు మా పార్టీ నుండి పిలుపు రాలేదని ఎంత మొత్తుకున్నా స్టేషన్ వచ్చి సంతకం పెట్టి వెళ్లాలని దాంతోపాటు పెళ్లి కాని మహిళలు, పిల్లల తల్లులు ఉన్నారని, త్వరగా ఇంటికి పంపించమని ఎంత మొత్తుకున్నా సరే సుమారు 10 గంటల వరకు మా అందరినీ స్టేషన్లో బంధించి ఉంచారు. తప్పులు చేసిన వాళ్ళు యథేచ్ఛగా తిరుగుతుంటే వాళ్ళని పట్టుకుని అరెస్ట్ చేయలి కాని, న్యాయం కోసం పోరాటం చేసే వాళ్ళని అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసం ఆవేదన వ్యక్తం చేశారు.

## శాంతిపురం బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం చేసిన కేజీ సత్రం జనసైనికులు

( మొదటి పేజీ తరువాయి )

సమయంలో పరామర్శించి, రాజేంద్ర – సోమశేఖర్ ల కుటుంబానికి రూ.15,000 లు, అరుణాచలంకుటుంబానికిరూ.10,000లు,తన రెండు చేతులు కాలిపోయి చికిత్స పొందుతున్న హరికృష్ణకుటుంబానికిరూ.10,000లు చొప్పున మొత్తం రూ.35,000 లను తోటి జనసైనికులు మరియు కళ్యాణ్ గారి అభిమానుల మధ్యన ఆర్థిక సహాయం చేసి మృతుల సమాధుల వద్ద ఘననివాళులు అర్పించి, క్షతగాత్రులైన అరుణ్, సంతోష్లను కలిసి పరామర్శించి, దుర్ఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, గ్రామస్తులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు నీరు మళ్లించిన ఆముదాలవలస జనసైనికులు



శ్రీకాకుళం ( జనస్వరం ) : శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస నియోజకవర్గంలో ని నారాయణపురం ఆనకట్ట కాలువ లోని నీరు విడిచిపెట్టక పోవడం వలన దిగువ గ్రామలైన రావికంఠి పేట, కొర్లకోట, కట్యాచార్యులపేట, వెదుర్లవలస, హనుమంతుపురం, తురకపేట, బొబ్బిలిపేట తదితర గ్రామాలకు చెందిన సుమారు వెయ్యి ఎకరాల వరి పంట ఎండకు ఎండి పాడైపోతున్న కారణంగా ఈ రోజు ఆముదాలవలస జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి పేడాడ రామ్మోహన్ రావు గారు రైతులు తో కలిసి నీరు విడిచిపెట్టుటకు తగు ఏర్పాట్లు చేసారు. ఈ కార్యక్రమంలో పేడాడ నర్సింగరావు, జనసేన-బీజేపీ ఉమ్మడి జడ్పీటీసి అభ్యర్థి పేడాడ సురపునాయుడు, బీజేపీ నేత బెండి రవికాంత్, అప్పలనాయుడు, గోవింద రావు, సింహాచలం, రాజారావు, నేతాజీ, అన్నజీ, రామకృష్ణ మరియు రైతులు పాల్గొన్నారు.

### చారెడు నేల - బతుకు బాట

( మొదటి పేజీ తరువాయి )

మన ముందు చాలా మంది వచ్చారు... తర్వాత కూడా చాలా మంది వస్తారు. దేశంలో మానవ వనరులకు కొదవ లేదు. కోట్లాది మంది జనాభా ఉన్నారు. ఇంతమంది ఉండి కూడా పొలాల్లో కలుపు తీయడానికి మనుషులు లేకుండాపోయారు. దీంతో కలుపు తీయడానికి భయంకరమైన మందులు వాడుతున్నాం. ఏ పంటను వేసినా ఈ కలుపు మందుల ప్రభావం లివర్, బ్రెయిన్ మీద పడి క్యాన్సర్ కు గురవుతున్నాం. ముఖ్యంగా మినుములు పండించడానికి మందులను ఎక్కువగా వాడుతున్నారు. అలా మనం తినే ఇడ్లీల్లోనూ ఆ కలుపు మందుల ప్రభావం ఉంటోంది. కలుపు మందు వాడకుండా పంట పండించుకోవడం పాలేకర్ విధానంలో చాలా సులభం. ముఖ్యంగా ప్రభుత్వాలు తీసుకొస్తున్న ఉపాధి హామీ వంటి పథకాలను వ్యవసాయానికి అనుసంధానం చేస్తే రైతుకు లాభం చేకూరుతుంది, ఉత్పత్తి పెరుగుతుంది. వ్యవసాయ కూలీలకు ఇస్తున్న రూ.300 రూపాయల్లో ప్రభుత్వం రూ.150, రైతు రూ.150 భరించవచ్చు. రైతే దగ్గరుండి వ్యవసాయ పనులు పూర్తి చేయించుకొనే అవకాశం వస్తుంది. ఆర్థిక వెసులుబాటు ఉంటుంది.

అధిక దిగుబడులవైపు పరుగులు పెట్టి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేశాం. ఇప్పటికీ కొన్ని రాష్ట్రాల్లో దేశీయ విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. ఒడిశా, ఛత్తీస్ గఢ్, బీహార్ వంటి రాష్ట్రాల్లో ఏ చిన్న రైతు దగ్గరకు వెళ్లిన10 రకాల దేశీయ విత్తనాలు లభ్యమవుతాయి. ఇప్పటికీ ఒడిశాలోని పూరి జగన్నాథ్ స్వామి ఆలయంలో రోజుకు మూడు రకాల వరి విత్తనాలతో భోజనం పెడతారు. రేపు మళ్లీ మరో మూడు రకాల విత్తనాలతో భోజనం వడ్డిస్తారు. ఇలా సంవత్సరంలో దాదాపు వెయ్యి రకాల విత్తనాలతో భోజనం పెడతారు. ఇప్పటికీ దేశంలో 5 వేల రకాల విత్తనాలు బతికే ఉన్నాయి. కొన్ని దేశవాళీ వరి విత్తనాలతో పండించిన ఆహారం తీసుకొనే మహిళల్లో సంతాన సాఫల్యం కలిగే అవకాశం ఉంది. ఇలాంటివి అగ్రికల్చర్ యూనివర్సిటీల్లో సైంటిస్టులు చెప్పారు" అన్నారు.

### హిందూ దేవాలయాలపై దాడులను ఖండిస్తూ, సింహాచలం దేవస్థానం ఏఈ గారికి వినతి పత్రం అందజేత : జనసేన నాయకులు సందీప్ పంచకర్ల

( మొదటిపేజీ తరువాయి )

ఈ కార్యక్రమంలో భీమిలి జనసేన ఇంచార్జ్ డా. సందీప్ పంచకర్ల గారు మాట్లాడుతూ రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ, హిందూ దేవాలయాలపై దాడులు జరగడం దురదృష్టకరమని పిఠాపురంలో జరిగిన దేవత మూర్తుల విగ్రహాల ధ్వంసం, కొండ బిట్రగుంట రథం దహనం, అంతర్వేదిలో జరిగిన లక్ష్మీ నరసింహస్వామి రథం దహనం చూస్తుంటే కొన్ని దుష్టశక్తులు కావాలనే హిందువుల మనోభావాల దెబ్బతినేలా, విద్వేషాలు రెచ్చ కొట్టేలా ప్రయత్నాలు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, బీజేపీ నాయకులు, జనసైనికులు, హిందూ ధార్మిక సభ్యులు పాల్గొన్నారు.

### జనసేన పార్టీ బలోపేతానికి ఎచ్చెర్ల మండలం చిన్నారావు పల్లి గ్రామంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు సమావేశం



ఎచ్చెర్ల ( జనస్వరం ) : ఎచ్చెర్ల నియోజకవర్గం చిన్నారావుపల్లి గ్రామంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ముందుగా చిన్నారావు పల్లి జనసేన నాయకులతో సమావేశం అయ్యి, గ్రామ స్థాయిలో జనసేన పార్టీని ఏ విధంగా ముందుకు తీసుకు వెళ్లాలో సూచనలు ఇవ్వడం జరిగింది. తదుపరి నియోజకవర్గంలో ఏ విధంగా ముందుకు వెళ్లాలో సీనియర్ నాయకులు నిర్ణయం తీసుకున్నారు.

ఈ సమావేశం లో ముఖ్యమైన విషయాలు :

1.గ్రామస్థాయిలో జనసేన పార్టీ జండా ఆవిష్కరణలు నెలకి ఒక మండలం లో ఒక గ్రామం చొప్పున నాలుగు మండలాల్లో నాలుగు గ్రామాల్లో జెండాను ఎగరవేయడం.

2. స్థానిక మండల కేంద్రాల్లో జనసేన పార్టీ కార్యాలయాలు ప్రారంభించడం.

3.నాలుగు మండలాల్లో పార్టీని బలోపేతం చేయడం కొరకు తాత్కాలికంగా మండల స్థాయిలో టీం నియమించడం.

4. నియోజకవర్గ స్థాయిలో 9మంది సభ్యులతో ఒక తాత్కాలిక కోర్ టీం నియమించడం.

5.ఏ గ్రామంలో సమస్య వచ్చినా సరే నియోజకవర్గ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొనడం వంటి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

### జనసేన నాయకులపై బెదిరింపులను నిరసిస్తూ విడవలూరు పోలీసులకు ఫిర్యాదు



నెల్లూరు ( జనస్వరం ) : రామతీర్థం గ్రామంలో ఉప్పునీటి సమస్యమీద సెప్టంబర్ 2 వ తేదీ పవన్ కళ్యాణ్ గారి జన్మదినం సందర్బంగా నెల్లూరు జిల్లా కలెక్టర్ గారికి అర్జీ ఇవ్వడం జరిగింది. ఈ సమస్యమీద కలెక్టర్ గారు పెద్దమనస్సుతో తక్షణమే స్పందించి 24 గంటలు తిరిగేలోపు జిల్లాకు సంబంధించిన RWS అధికారులను రామతీర్థ గ్రామానికి పంపించి నివేదికను కోరడం జరిగింది. గ్రామాన్ని సందర్శించిన అధికారులు గ్రామంలో సమస్యను పర్యవేక్షించి అతిత్వరలో సమస్యను పరిష్కరిస్తామని తెలిపుతూ కలెక్టర్ గారికి నివేదికను సమర్పించారు. గ్రామానికి వచ్చిన అధికారులు బయలుదేరిన వెంటనే ఆప్రాంతంలో నీటిని అమ్ముతున్న ప్రవైట్ వాటర్ ప్లాంటు యజమాని, ఫిర్యాదు చేసిన డా అజయ్ కుమార్ గారి తండ్రికి మరియు కుటుంబసభ్యులకు ఫోన్ చేసి బెదిరింపులు ప్రారంభించినారు. రామతీర్థం గ్రామంలో ఉప్పునీటి సమస్య పరిష్కారం అయితే అతని వ్యాపారం దెబ్బతింటుందని మీడియాలో చెప్పలేని భాషతో తిడుతూ వేదిస్తున్నారు. ఆ విషయం మీద పోలీసు వ్యవస్థ మీద గౌరవంతో మాకు న్యాయం చేయమని విడవలూరు సబ్ ఇన్స్పెక్టర్ గారికి అర్జీ ఇవ్వడం జరిగింది. ఈ బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తి గురించి గ్రామంలో విచారించగా, అతను నీటిని అమ్ముతున్న వాటర్ ప్లాంటుకు ఎటువంటి అనుమతులు లేవని గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఆ యొక్క వాటర్ ప్లాంట్ ని వెంటనే రద్దుచేయాలని జనసేనపార్టీ డిమాండ్ చేస్తుంది. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి వీటిమీద చర్యలు తీసుకోవాలని జనసేనపార్టీ డిమాండ్ చేస్తుంది అని జనసేన నాయకులు గునుకుల కిషోర్ అన్నారు.

### వికలాంగుడికి వీల్ చైర్ మంజూరు చేయండి : టెక్కలి జనసేన కణితి కిరణ్



టెక్కలి ( జనస్వరం ) : కాపుగోదాయవలస గ్రామం తమాడ రామారావు అనే వికలాంగుడు ప్రమాదవశాత్తు తన ఎడమ కాలుని కోల్పోయానని తనకు వీల్ చైర్ ఇప్పించమని తన ఇబ్బందులను కణితి కిరణ్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించి సంతబొమ్మలి ఎంపీడీఓ ఆఫీస్ లో గత 2019 సాధారణ ఎన్నికల కోసం ప్రభుత్వం తెప్పించిన వీల్ చైర్స్ నిరుపయోగంగా ఉన్నాయని అందులో ఒక వీల్ చైర్ ను రామారావు కి మానవతా దృక్పథంతో ఇప్పించమని టెక్కలి జాయింట్ కలెక్టర్ సూరజ్ గారికి వినతి పత్రం ద్వారా కోరారు. తక్షణమే సంతబొమ్మలి ఎంపీడీఓ గారిని సంప్రదించి తగు సహాయం అందిస్తామని జాయింట్ కలెక్టర్ సూరజ్ గారు స్పందించారు.

### దళితులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ జనసేన పార్టీ నాయకుల నిరసన

( మొదటి పేజీ తరువాయి )

పెరిగిపోతున్నాయి. అయిన రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని, దళితులపై దాడులకు సంబంధించి 150 కేసులు రాష్ట్రవ్యాప్తంగా నమోదయ్యాని, దళితుల అసైన్డ్ భూముల్లో ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు పలు గ్రామాల్లో ఇప్పటికే రంగం సిద్ధం చేశారని, వైసీపీకి ఓట్లు వేయలేదని దళితుల పెన్షన్లు నిలిపివేస్తున్నారని అయినంపూడిలో మచ్చ అంజమ్మ కుటుంబంపై దాడులు గానీ, మచిలీపట్నంలో పద్మజ హత్యకేసులో గాని ఇప్పటి వరకు కనీసం మహిళా కమిషన్ స్పందించలేదు. దిశ చట్టం కింద కేసులు నమోదు కూడా చేయలేదంటే దళితుల పట్ల వైయస్ జగన్ ప్రభుత్వానికి ఎంత చిన్నచూపు ఉందో అర్థం చేసుకోవచ్చున్నారు. దళితులపై పార్టీల పేరుతో వేధింపులు ఎక్కువయ్యాయిని, అసైన్డ్ ల్యాండ్ లో అధికార పార్టీ నాయకులకు కబ్జాలు పెరిగిపోయాయిని, దళితులపై ఎక్కడపడితే అక్కడ శిరోముండనాలు జరుగుతున్న హోం శాఖ మంత్రి సుచరిత గారు దళిత వర్గానికి చెందిన వారే ఆయనప్పటికీ స్పందించడంలేదన్నారు. కార్పొరేటర్ అభ్యర్థి కత్తి డేవిడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆటవిక పాలన కొనసాగుతుందని, వైయస్ జగన్ ప్రభుత్వం దళిత ద్రోహుల ప్రభుత్వం అన్నారు. కార్పొరేటర్ అభ్యర్థి మైనర్ బాబు మాట్లాడుతూ దళితులపై జరుగుతున్న దాడుల్లో పోలీస్ శాఖ విచారణ అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో సవ్యంగా జరగడం లేదని, ఎస్సీ ఎస్టీల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను పక్కదారి పట్టిస్తూ వాళ్ల అభివృద్ధిని జగన్ ప్రభుత్వం అడ్డుకుంటుందని అన్నారు. దళితులు అంటే కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తున్నారని అన్నారు. కార్పొరేటర్ అభ్యర్థి ప్రదీప్ రాజు మాట్లాడుతూ వైయస్సార్ సిపి ప్రభుత్వానికి ఓటు వేయకపోతే వారిని గ్రామ బహిష్కరణ చేస్తున్నారని, పథకాలు కూడా సవ్యంగా అమలు చేయడం లేదని, వైయస్ జగన్ అధికారంలోకి వచ్చాక పెళ్ళికానుక పథకాన్ని అటకవెక్కించారని ఆరోపించారు.

### జనసేన పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయడానికి జనసైనికులతో చర్చించిన ఎచ్చర్ల నాయకురాలు శ్రీ కాంతి శ్రీ గారు



ఎచ్చర్ల ( జనస్వరం ) : ఎచ్చెర్ల మండలం. తోటపాలెం పంచాయతీ కల్మినగర్ లో శ్రీమతి శ్రీ క్రాంతి శ్రీ గారు, Dr విశ్వక్సేన్ గారు జనసేన పార్టీని గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి ఏవిధంగా ముందుకు సాగాలో జనసేనా సిద్ధాంతాలను ప్రజలుకు పూర్తిగా తీసుకెళ్లాలని వివిధ అంశాలపై సమావేశం పెట్టి చర్చించడం జరిగింది. క్రాంతి శ్రీ గారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుగా స్పందించి పరిష్కారం చెప్పేది ఒక్క జనసేన మాత్రమే అని అన్నారు. పార్టీలతో, కులాలతో మతాలతో సంబంధం లేకుండా అందరికి సమాన్యాయం చేసేది ఒక్క జనసేన మాత్రమే అని చెప్పారు. కరోనా కష్టకాలంలో జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకుజనసేవకార్యక్రమంద్వారాఎంతోమందికి సేవలు చేశామని, అలాగే కరోనా బాధితులకి అండగా దాదాపుగా 650 ఆక్సిజన్ సిలెండర్లను రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ ఆసుపత్రులకు ఇచ్చామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామ జనసేన నాయకులు, కార్యకర్తలు సలహా సూచనలు తెలియజేసారు, అలాగే పవన్ కళ్యాణ్ వారోత్సవాల్లో పాల్గొని, ఘనంగా జన్మదిన సేవా కార్యక్రమాలు సహకరించిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేసారు.

## జనసేన ప్రెస్ నోట్స్

### గ్రామాల డబ్బు గ్రామాల్లోనే ఉండాలి - నగరాల డబ్బు గ్రామాలకు రావాలి

ప్రకృతి వ్యవసాయం గురించి అందరికీ తెలియాలి. ఈ తరహా సాగు విధానంతో చిన్నపాటి భూమిలో ఒక కుటుంబంలో నలుగురూ కలిసి పని చేసుకొంటే ఎంత ఆదాయం వస్తుంది అనే ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం." అని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు తెలిపారు. ప్రకృతితో ముడిపడిన ఈ వ్యవసాయ విధానం అవసరం, విశిష్టత గురించి తెలిపే అనుభవం శ్రీ విజయరామ్ గారికి ఉంది అన్నారు. ప్రకృతి వ్యవసాయ విధానం గురించి శ్రీ విజయరామ్ గారు మాట్లాడుతూ "ప్రకృతి వ్యవసాయం గురించి చెప్పే ముందు నేను ముందు ఆచరించాలి... తర్వాత చెప్పాలి అని కృష్ణా జిల్లాలో ఆరు ఎకరాలు కొని అక్కడ చెరువు తవ్వాను. శ్రీ పాలేకర్ గారు చెప్పే విధానంలో 10 శాతం చెరువు... 10 శాతం అడవి అంటారు ఎక్కడైనా సరే... నేను ముందుగా చెరువు తవ్వుకున్నాను. మనం మాగాణులు అంటే చాలా మంచిది అనుకుంటాం. అవి వరికి అనుకూలం. వైవిధ్యం అంటే తెలంగాణ, రాయలసీమల్లోనే బతికుంది. మెట్ట సేద్యం మంచిది. ప్రకృతి వ్యవసాయాన్ని మాగాణిలో కూడా మేం రూపొందిస్తున్న ఫైవ్ లేయర్ మోడల్ ప్రకారం చేసుకోవచ్చు.

శ్రీ పాలేకర్ గారు ఒక మాట చెబుతారు - గ్రామం డబ్బులు గ్రామంలోనే ఉండాలి... నగరాల డబ్బులు గ్రామాలకు రావాలి అంటారు. యూరియా, డి.ఎ.పి. కలుపు మందులు, పురుగు మందులు, ట్రాక్టర్లు, స్పేర్ పార్టులు, డీజిల్ ఆయిల్.. ఇలా ఏదైతేనేం ఒక గ్రామం నుంచి రూ.16 లక్షలు విదేశాలకు వెళ్తున్నాయి. భారత దేశంలో ఇలాంటి గ్రామాలు 6 లక్షలు ఉన్నాయి. రెండవది అందరికీ అన్నంపెట్టే రైతుకి అన్నం దొరకడం లేదు. 15 సంవత్సరాల్లో 3 లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.

భారత దేశానికి ఈ ప్రపంచంలోనే ఇప్పటికీ అతి గొప్ప స్థానం ఉంది. గురు స్థానంలో ఉంది. ఎందుకు అంటే 75 శాతం జీవ వైవిధ్యం భారత దేశానికి భగవంతుడు ఇచ్చి, మిగిలిన దేశాలకు 25 శాతం ఇచ్చాడు. ఇక్కడున్నది సమ శీతోష్ణస్థితి. కాలానికి తగ్గట్టు పండ్లు, ఫలసాయాన్ని ఇచ్చాడు భగవంతుడు. ఇది మీకు బయట దేశాల్లో చూసుకుంటే విపరీతమైన చలి లేదా విపరీతమైన ఎండ. శ్రీ పాలేకర్ గారు గత 38 సంవత్సరాలుగా 40 లక్షల మంది రైతులకు శిక్షణ ఇచ్చారు. అందులో నేను ఒక్కడిని. 40 లక్షలు అనుకున్నా కూడా చాలా పెద్ద సంఖ్యలా కనబడుతుంది గానీ, దేశ జనాభాతో మనం చూస్తే ఒక్క శాతం లేదు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు నాతో మాట్లాడినప్పుడు ఇది నేను రాజకీయాల గురించి చేయడం లేదు. ఇది నా బాధ్యత అన్నారు.

భారతదేశంలో ఇప్పటి వరకు శ్రీ పాలేకర్ గారు తెలుగురాష్ట్రాలకు చాలా ఎక్కువ సమయం ఇచ్చారు. కానీ ప్రకృతి వ్యవసాయంలో భారత దేశంలో కర్ణాటక మొదటి స్థానంలో ఉంది. కారణం ఏంటంటే గోవుని పూజించే స్వాములు, పీఠాధిపతులు, వారి ఆశ్రమాలన్నీ అక్కడ ఎక్కువ. తమ భక్తులకు ప్రకృతి వ్యవసాయం గురించి వివరించారు. అలాంటి బాధ్యత ఇక్కడ స్వాములంతా తీసుకోవాలి.

ఈ భూమ్మీద వేల కోట్ల జీవరాశులు ఉన్నాయి. మనిషి లేకుండా ఎప్పటి నుంచో ఈ భూమ్మీద ఉన్నాయి ఇవి. మనిషి అవసరం వాటికి ఎక్కడా లేదు. కానీ వాటి అవసరం మనిషికి ఉంది. వీటిని పెంచి పోషించేది ఈ ప్రకృతి వ్యవసాయం మాత్రమే. శ్రీ పవన్ కళ్యాణ్ గారు లాంటివారు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తే ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయంలో ముందు ఉంటుందని నమ్ముతున్నాను. అందరికీ విషతుల్యం కాని ఆహారం ఇవ్వాలి. మా తాత ఉన్నప్పుడు ఇన్ని క్యాన్సర్ ఆసుపత్రులు లేవు. నాన్న ఉన్నప్పుడు ఇన్ని లేవు. మనం ఉన్నప్పుడు ఇన్ని వచ్చాయి. మన కొడుకులు, మనవళ్లు వచ్చే సరికి పరిస్థితి ఏమవుతుంది అనే భయం ఉంది. అందరికీ ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కలగాలి" అన్నారు.

### గండికోట రిజర్వాయర్ నిర్వాసితులకు న్యాయం చేశాకే ముందుకు వెళ్లాలి

కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలోని గండికోట రిజర్వాయర్ ఫేజ్ -2లో 23 టీఎంసీల నీటిని నిల్వ సామర్థ్యం. పెంచే పనులను నిర్వాసితులకు న్యాయం చేసిన తరవాతే మొదలుపెట్టాలి. ఫేజ్ 2 కోసం తాళ్ల ప్రొద్దుటూరుతోపాటు మరో 16 ముంపు గ్రామాల ప్రజలను బలవంతంగా ఖాళీచేయించడం దురదృష్టకరం. నిర్వాసితులకు సరైన పరిహారం చెల్లించకుండా... పునరావాసం కల్పించకుండా హుటాహుటిన ఖాళీ చేయించడం బాధాకరం. పరిహారం ఇచ్చి, పునరావాస వసతులు కల్పించాకే ఖాళీ చేస్తామని నిర్వాసితులు నిరసన వ్యక్తం చేస్తే... వారిపై పోలీసు బెటాలియన్ దింపారు. ఈ విషయాన్ని మా పార్టీ నాయకులు నా దృష్టికి తీసుకువచ్చారు.

పిచ్చుకమీద బ్రహ్మాస్త్రం లాగా నిర్వాసితులపై పోలీసులతో లాఠీఛార్జ్ చేయించి భయభ్రాంతులకు గురి చేయడం సరైన పద్ధతి కాదు. పోరాట యాత్రలో భాగంగా శ్రీకాకుళంలో పర్యటిస్తున్నప్పుడు వంశధార ప్రాజెక్టు నిర్వాసితులను, కలిశాను. ప్రభుత్వం కల్పించిన వసతి గృహాల్లో సరైన సౌకర్యాలు లేక వారు పడుతున్న ఇబ్బందులు కళ్లారా చూశాను. కుటుంబాలు విచ్ఛిన్నం అయిపోయి చెట్టుకొకరు పుట్టకొకరు చొప్పున చెదిరిపోయామని బాధితులు తమ గోడు చెబుతుంటే కళ్ళు చెమర్చాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టులు ప్రారంభించడం తప్ప... నిర్వాసితులకు సరైన న్యాయం జరిగిన దాఖలాలు లేవు. జనసేన పార్టీ తరపున ప్రభుత్వాన్ని కోరుకుంటుంది ఏమిటంటే...గండికోట రిజర్వాయర్ ఫేజ్2 నిర్వాసితులకు న్యాయం చేశాకే ప్రాజెక్టు పనులను ముందుకు తీసుకెళ్లండి. ఆ గ్రామాల ప్రజల్లో ఎస్సీలు, బి.సి. వర్గాల ప్రజలు ఎక్కువగా ఉన్నారు. పేద రైతులు ఉన్నారు. బాధితులకు ముఖ్యమంత్రి భరోసా కల్పించాలి. లేదంటే మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోనే ప్రజలకు ఇంత అన్యాయం జరిగిందనే సంకేతాలు బయటకు వెళ్తాయి. నిర్వాసితులకు సంపూర్ణ పరిహారం ఇవ్వాలి, న్యాయం జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

### ఆలయాల పరిరక్షణలో ప్రభుత్వ విర్లిప్తత. కాలయాపనవతో ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయి

అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ పవిత్ర రథం దగ్ధం... అంతకు ముందు పిఠాపురం, కొండబిట్రగుంటలో చోటు చేసుకున్న ఈ తరహా ఘటనలలో ప్రభుత్వం ఉదాసీనంగా, నిర్లిప్తంగా వ్యవహరించడం వల్లే దీక్షలు చేసి భక్తులు రోడ్డు మీదకు వచ్చి నిరసన తెలియచేసే పరిస్థితులు వచ్చాయి అని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు చెప్పారు. వైసీపీ ప్రభుత్వం పిఠాపురంలో దేవతా విగ్రహాలను ధ్వంసం చేసిన ఘటనలోనే అసలు దోషులను పట్టుకొని కఠిన చర్యలు తీసుకొని ఉంటే ఈ పరిస్థితులు ఉత్పన్నం అయ్యేవి కావు అన్నారు. ఎవరో మతిస్థిమితం లేనివారి చర్య అని ఉదాసీనంగా తేల్చేయడం వల్లే వరుస ఘటనలు చోటు చేసుకొంటున్నాయి అన్నారు. గురువారం ఉదయం 10గంటలకు హైదరాబాద్ లోని తన స్వగృహంలో ధర్మ పరిరక్షణ దీక చేపట్టారు.

ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "ఇదేదో ఒక రోజులో జరిగిందో... ఒక సంఘటన గురించో చేస్తున్నది కాదు. కరోనా విపత్తు ఉన్న పరిస్థితుల్లో కూడా ప్రజలు తమ నిరసనలు తెలియచేసేందుకు రోడ్ల మీదకు వస్తున్నారు. వారి భావోద్వేగాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుసుకోవాలి. అంటే వారి మనోభావాలు ఏ విధంగా దెబ్బ తిన్నాయో ప్రభుత్వం గ్రహించాలి. పిఠాపురంలో దేవతా విగ్రహాలను ధ్వంసం చేసినప్పుడు ఓ మతిస్థిమితం లేని వ్యక్తి చేసిన చర్య అన్నారు. ఆ తరవాత కొండబిట్రగుంటలో స్వామివారి రథాన్ని దహనం చేసినప్పుడూ ఓ మతిస్థిమితం లేనివారి పని అని చెప్పారు. ఇప్పుడు అంతర్వేది ఘటనలోనూ పోలీసులు నమ్మశక్యం కాని కారణాలు చెబుతున్నారు. ఈ కారణాలు హాస్యాస్పదంగా ఉన్నాయి. రాజకీయాలంటే ఆసక్తి లేని మహిళలు, పిల్లలు కూడా వీటిని విని విస్తుపోతున్నారు... నవ్వుతున్నారు. మతిస్థిమితం లేనివారు కేవలం హిందూ - దేవాలయాలను, రథాలను మాత్రమే లక్ష్యంగా చేసుకొంటున్నారా అని ప్రశ్నిస్తున్నారు. వరుసగా ఇదే తరహా ఘటనలు చోటు చేసుకొంటూ ఉంటే ధర్మాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ బాధపడుతున్నారు. శాంతి భద్రతలు కాపాడాల్సిన ప్రభుత్వం ఆలయాల విషయంలో చోటుచేసుకొంటున్న దాడులు, దుశ్చర్యలపై విచారణ చేసి ఎందుకు, నిందితులను పట్టుకోవడం లేదు. కాలయాపన చేస్తూ నిర్లిప్తంగా ఉండటంతో భక్తుల మనోభావాలు దెబ్బ తింటున్నాయి. ఈ దుశ్చర్యలకు కారకులైనవారిని పట్టుకొని కఠిన చర్యలు తీసుకోవాలని అందరూ కోరుతున్నారు. ప్రజల మనోభావాలు గాయపడ్డాయి.... ఒక పరంపరగా దుశ్చర్యలు జరుగుతున్నాయి. కాబట్టి రాజకీయ పార్టీగా ఒక బాధ్యతతో స్పందించి మాట్లాడుతున్నాం. ప్రభుత్వంలో బాధ్యత కలిగినవాళ్ళు ఇందుకు భిన్నంగా ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. తమ ప్రభుత్వాన్ని అస్థిరపరచేందుకు ఇలాంటి పనులు చేస్తున్నారు అని అర్థం లేని వాదన వినిపిస్తున్నారు. ఆలోచించి మాట్లాడండి. 151మంది ఉన్నారు కదా... మిమ్మల్ని ఎవరు అస్థిరతకు గురిచేస్తారు. వరుసగా చోటుచేసుకొంటున్న ఈ ఘటనలపై బలమైన చర్యలు ఎందుకు తీసుకోలేకపోతున్నారు? భక్తుల మనోభావాలు కాపాడండి. ఒక భావోద్వేగంతో బయటకు వచ్చారు.

## జనసైనిక్ పంచ్

శ్రీనివాస్ కుసుమపూడి ( జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి )

రాజకీయాల్లోకి వ్యాపార వేత్తలు - పాత్రికేయ రంగంలోకి పారిశ్రామిక వేత్తలు ప్రవేశించాక... వ్యభిచార వృత్తికి గౌరవం పెరిగిన మాట కఠోర వాస్తవం.

"కోర్టులు అత్యుత్సాహంతో కేసులు వేసిన వారికి మొట్టికాయలు వేస్తున్నాయి". ఈ వాక్యంలో 'అత్యుత్సాహం' చూపిస్తున్నది కోర్టులా, కేసులు వేసిన వారా?

అర్ధరాత్రి ఒంటిగంటకు తేనెతుట్టకు నిప్పుపెట్టారు అంటే వారు నిజంగా మతిస్థిమితం లేనివారైనా అయ్యుండాలి. లేదా... ప్రభుత్వ మద్యం తాగినోళ్ళయినా అయ్యుండాలి.

### గండికోట ఫేజ్ - 2 నిర్వాసితులకు భూ సేకరణ చట్టం 2013ను సక్రమంగా అమలు చేయాలి

కడపజిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలోని తాళ్లపొద్దుటూరు, మరో 16 గ్రామాలను ప్రజల్ని గండికోట రిజర్వాయర్ ఫేజ్ 2 పనులు కోసం బలవంతంగా తరలించేస్తున్నారు. భూసేకరణ చట్టం - 2013 సక్రమంగా అమలు చేయకుండా, సరైన పునరావాస చర్యలు చేపట్టకుండానే నిర్వాసితులకు నోటీసులిచ్చి బలవంత పెడుతున్నారు. ఎటువంటి సహాయపునరావాస కార్యక్రమాలు లేకుండా ఇళ్లు ఎలా ఖాళీ చేయాలని వైసీపీ నాయకులే ప్రశ్నిస్తున్నారు. తాళ్లపొద్దుటూరు గ్రామంతోపాటు 16 గ్రామాల ప్రజలకు జనసేన పార్టీ తరఫున మనస్ఫూర్తిగా మద్దతిస్తున్నాం. అక్కడి పరిస్థితిని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బొలిశెట్టి సత్య, కడప జిల్లా నాయకులు శ్రీ సుంకర శ్రీనివాస్ వివరించారు. బాధితుల పక్షాన జాతీయ మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేయనున్నాం. భూసేకరణ చట్టం అమలు చేసి,పునరావాసం ఇవ్వాలి... అవి అమలు చేయడం లేదని సంబంధిత కేంద్ర సంస్థల దృష్టికి తీసుకువెళ్తాం. మీకు న్యాయం జరిగే వరకు మీ పక్షాన నిలబడతాం. మీకు అండగా ఉంటాం.

## కడపల్లి దుర్ఘటన మృతుల కుటుంబాలకు జనసేన ఆర్థిక సాయం

ఒక్కో కుటుంబానికి రూ.13.25 లక్షలు, గాయపడిన వారి కుటుంబాలకు రూ.1.25 లక్షల అందచేత



చిత్తూరు ( జనస్వరం ) : చిత్తూరు జిల్లా శాంతిపురం సమీపంలోని కడపల్లి దగ్గర ఈ నెల 1వ తేదీన చోటు చేసుకున్న దుర్ఘటనలో కన్నుమూసిన జనసైనికుల కుటుంబాలకు జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు పార్టీ తరపున ప్రకటించిన ఆర్థిక సాయాన్ని పార్టీ ముఖ్య నేతలు శుక్రవారం ఉదయం అందచేశారు. ఆ దుర్ఘటనలో మృతి చెందిన శ్రీ రాజేంద్రప్రసాద్, శ్రీ సోమశేఖర్, శ్రీ అరుణాచలం కడపల్లి వాసులు. వీరి కుటుంబాలను పార్టీ నేతలు పరామర్శించి శ్రీ పవన్ కల్యాణ్ గారి తరపున చెక్కులు అందచేశారు. జనసేన పార్టీ తరపున ప్రకటించిన సాయంతో పాటు మెగా హీరోలు శ్రీ రాంచరణ్, శ్రీ అల్లు అర్జున్, శ్రీ పవన్ కల్యాణ్ గారి చిత్రాల నిర్మాతలు శ్రీ దిల్ రాజు, శ్రీ ఎ.ఎం.రత్నం, మైత్రి మూవీస్ శ్రీ నవీన్, శ్రీ రవి, జనసేన ఎన్.ఆర్.ఐ. శ్రీ రాజేంద్రప్రసాద్, శ్రీ సోమశేఖర్, శ్రీ అరుణాచలంల కుటుంబాలకు విభాగం ప్రకటించిన మొత్తం కలిపి మృతులు ఒక్కొక్కరికీ రూ. 13.25 లక్షలు, ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నలుగురికీ ఒక్కొక్కరికీ రూ. 1.25 లక్షల మొత్తాన్ని చెక్కుల రూపంలో ఇచ్చారు.

## కదిరి నియోజకవర్గంలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేసిన ఇంచార్జ్ భైరవ ప్రసాద్



కదిరి ( జనస్వరం ) : కదిరి నియోజకవర్గంలోని కదిరి మండలం పట్నం గ్రామపంచాయతీ జనసేన పార్టీ కమిటీని నియోజకవర్గ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ సమక్షంలో కదిరి పార్టీ కార్యాలయం నందు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షునిగా రమణప్ప కార్యదర్శులుగా లక్ష్మీపతి, చంద్రశేఖర్ సభ్యులుగా శంకర్, భార్గవ, ధనుంజయ, మారుతి, చంద్రకాంత్, అనిల్ కుమార్, భార్గవ, గణేష్ లను ఎంపిక చేశారు. మిగతా కమిటీని పూర్తిస్థాయిలో తొందరలోనే ఎంపిక చేస్తామని వారు తెలియజేశారు. అలాగే పవన్ కళ్యాణ్ గారి ఆశయాలకు అనుగుణంగా పార్టీని పట్నం గ్రామంలో బలోపేతం చేసి పట్నం పంచాయతీలో జనసేన జెండాను ఎగుర వేస్తాము అని తెలియజేశారు. భైరవ ప్రసాద్ గారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుగా స్పందించి పరిష్కారం చెప్పేది, కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకునేది ఒక్క జనసేన పార్టీ మాత్రమే అని ఆయన అన్నారు.

## దామలచెరువు జనశ్రేణులతో కలసి స్థానిక సమస్యలు మరియు పార్టీ బలోపేతం అంశాల గురించి చర్చిన కంచన శ్రీకాంత్



చంద్రగిరి ( జనస్వరం ) : కంచన శ్రీకాంత్ గారు మాట్లాడుతూ ఎలాంటి సమస్య వున్నా, ఏ సమయములో అయినా అందరికి అందుబాటులో ఉంటానని కార్యకర్తలకి భరోసా కల్పించారు. అలాగే కరోనా కష్టకాలంలో జనసైనికులు అందరూ కలసి తిరుపతి రుయా హాస్పిటల్ కి ఆక్సిజన్ వెంటిలేటర్ సెట్ ని, మరియు కరోనాతో తల్లి,తండ్రులని కోల్పోయిన కుటుంబానికి 25000 రూపాయల ఆర్థిక సహాయం అందుంచినందుకు అభినందిస్తూ వారిని శాలువాతో సత్కరించి మెమెంటోని అందజేశారు.

## రాజంపేటను అన్నమయ్య జిల్లాగా ప్రకటించాలి: సంయుక్త కార్యాచరణ కమిటీకి సంఘీభావముగా ఈ రోజు దీక్షలో జనసేన పార్టీ



రాజంపేట ( జనస్వరం ) : రాజంపేట పట్టణంలో రాజంపేట జిల్లా సాధన సమితి వారి ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష లో జనసేన పార్టీ ఇంచార్జ్ వెంకటరమణ గారి ఆధ్వర్యంలోజనసైనికులు, వీర మహిళలు, బండ్ల రాజేష్ ,సాయి కృష్ణ, ఉద్దండ వెంకటేష్ , తొండపునాటి రాజేష్, మరియు రజిత, గన్నె మస్తాన్ పాల్గొన్నారు. పార్లమెంటరీ స్థాయిలను జిల్లాగా ప్రకటిస్తామని చెప్పినందున, మొదటి నుండి పార్లమెంటుగా ఉన్న రాజంపేటను జిల్లాగా చేసి తీరాలని , మీ రాజకీయ నాయకుల స్వార్ధానికి కి రాజంపేటను బలిచేయొద్దని జనసేన పార్టీ కోరుకుంటుంది.

## ధర్మాన్ని పరిరక్షిద్దాం — మత సామరస్యాన్ని కాపాడుకుందాం



న్యూస్ ( జనస్వరం ) : హిందూ దేవతా విగ్రహాలను ధ్వంసం, ఆలయ రథాలను దగ్ధం చేయడం ఇలాంటి ఘటనల నేపథ్యంలో ఆడ పడుచులందరూ...మన ధర్మాన్ని పరిరక్షించాలని సంకల్పం చెప్పుకొంటూ హారతులు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టాలని జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆదేశమిచ్చారు. సమాజంలోని అన్ని సమస్యలను, అన్ని బాధలను తెలుసుకుని వాటిని సహనంతో అర్థం చేసుకునేది మన తల్లులే. ఒక ధర్మాన్ని నిలబెట్టేటప్పుడు అన్నింటినీ ఆలోచించి, అందరికీ సమాన న్యాయం ఆడ మహిళలు చేయగలరు అని అన్నారు. శుక్రవారం సాయంత్రం 5.30 నుంచి 6.30 మధ్య సంధ్యా సమయంలో మత సామరస్యం కోసం, ధర్మపరిరక్షణ కోసం దీపాలు వెలిగించారు. ధర్మాన్ని పరిక్షిద్దాం, మత సామరస్యాన్ని కాపాడుదాం అని మనస్పూర్తిగా సంకల్పం చెప్పుకొని దేవతల్ని వేడుకున్నారు.

## ప్రమాదంలో కాలు దెబ్బతిని జీవనం సాగించలేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఒక పేద కుటుంబానికి అండగా జగ్గయ్యపేట జనసైనికులు



జగ్గయ్యపేట ( జనస్వరం ) : జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలో గండ్రాయి గ్రామంలో నివసిస్తున్న పల్లపు శ్రీను కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారన్న విషయం తెలుసుకుని జనసేన నాయకులు ఈమని కిషోర్ జనసేన పార్టీ అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. కిషోర్ కుమార్ మాట్లాడుతూ పల్లపు శ్రీనుని ఆవిడ భార్య 6 సంవత్సరాల క్రితం అతన్ని వదిలిపెట్టి వెళ్ళిపోయింది అని, ఆయన కూలి పని చేసుకుంటూ, రిక్షా తొక్కుకుంటూ ఆయన్ని, ఆయన తల్లిని కుమారుడిని పోషించుకుంటున్నారని, ప్రమాదవశాత్తు ఇనుప రేకు ముక్క కాలికి కోసుకుపోవటంతో ఎటూ కదలలేని పరిస్థితిలో ఉన్నారని, వారి కుటుంబానికి ప్రతి నెలా వారికి నిత్యావసర సరుకులు, కూరగాయలు, బియ్యం అందిస్తామని, అదే విధంగా కాలికి సంబంధించి చికిత్సకు అయ్యే ఖర్చు కూడా తమ వొంతుగా సహకారం అందిస్తామని తెలపటం జరిగింది.

జన స్వరం
అక్షరమే ఆయుధం ✍
www. Janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైన వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl